ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం | 21 | మార్చి | 2025 | పేజీలు: 4

## 20 క్వింటల్లా ప్రభుత్వ
# రాయితీ బియ్యం స్వాధీనం

ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్
దాదాపు రూ 40 వేల విలువ గల ప్రభుత్వ రాయితీబియ్యం,
తరలిస్తున్న వాహనం స్వాధీ నం
4 గురి పై కేసు నమోదు
అక్రమ సరుకు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు

4



# నేటి నుండే పదవ తరగతి పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- ఐదు నిమిషాల ఆలస్యం ఎత్తి వేత
- 9:35 వరకు హాజరుకు ఛాన్స్
- పరీక్ష కేంద్రాల గట్టి పోలీసు బందోబస్తు- 144 సెక్షన్ అమలు
- విద్యార్థులకు ఆన్ లైన్‌లో హాల్ టికెట్లతో రిలాక్స్
- ఆన్ లైన్‌లో హాల్ టికెట్లు లభి స్తున్నాయని తెలియని విద్యా ర్థులు కళాశాలల చుట్టు ప్రదిక్షణలు
- వేధింపులకు గురి చేసిన ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20, (ప్రజా జ్యోతి)** పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి ఈ పరీక్షలకు అధికారులు ఏ ర్పాటు పూర్తి చేశారు. తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తర గతి పరీక్షలు నేటి నుండి ప్రారం భం కానున్న దృష్ట్యా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అధికారు లు పూర్తి ఏర్పాట్లు చేశారు. ప్ర తి సంవత్సరం కొత్తగా ఐదు ని మిషాల నిబంధనను ఈసారి ఎత్తివేశారు. పరీక్షా సమయం 9బీ30 ప్రారంభం కావలసి ఉండ గా ఐదు నిమిషాలు అదనంగా అవకాశం ఇచ్చారు. పదవ త రగతి పరీక్షలకు హాజరయ్యే వి ద్యార్థులు 9:30 గంటలకు హా జరు కావలసి ఉంటుంది అని వార్య కారణాల వల్ల ఐదు ని మిషాలు ఆలస్య మైన ఈసారి అవకాశం ఇస్తున్నారు. ఈసారి పదవ తరగతి పరీక్షలు రాసే వి ద్యార్థులకు ఆన్ లైన్ లో హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే అవకాశం కల్పించడం వల్ల వి ద్యార్థులకు ఊరట లభించిం ది. లేకుంటే ప్రతి సంవత్సరం ఫీజులు కట్టని యెడల పాఠశా లల యజ మాన్యాలు విద్యా ర్థులను హాల్ టికెట్ల కోసం వే ధింపులకు గురి చేసేవి. అయి తే ఈ ఎడాది ప్రభుత్వం ఆన్ లైన్ లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకునే అవకాశం ఇవ్వ డం వల్ల విద్యార్థులు హర్షం వ్య క్తం చేశారు. అయినప్పటికీ కొ న్ని ప్రైవేటు పాఠశాలల యజ మాన్యాలు హాల్ టికెట్లు ఆన్ లైన్ లో డౌన్ లోడ్ చేసుకునే వి షయం తెలియక అనేక మంది విద్యా ర్థులు పాఠశాలల చు ట్టూ చెక్కర్లు కొట్టారు. అయిన ప్పటికీ ఆ ఫీజులు పూర్తిగా చె ల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని కొన్ని ప్రైవేటు పాఠశాలల య జమాన్యాలు వేదించడం వల్ల ఏడుస్తూ వెనుదిరిగి పోయారు. పాటశాలల యజమాన్యాలతో సంబంధం లేకుండా ఆన్ లైన్ ద్వారా హాల్ టికెట్లను డౌన్ లో డ్ చేసుకోవచ్చు అని తెలియ డంతో ఒక్కసారిగా హర్షం వ్య క్తం చేస్తూ అనేక మంది విద్యా ర్థులు ఆన్ లైన్ సెంటర్ ల కు పరుగులు తీసి తమ హాల్ టి కెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. ఈ పదవ తరగతి పరీక్షలు ఉ దయం 9:30 గంటల నుంచి ..మిగతా 2లో

### జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజలు
# మిషన్ భగీరథ నీటిని తాగాలి
## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20, (ప్రజాజ్యోతి)** మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలు మిషన్ భగీరథ నీరు తాగవచ్చని ఆ నీరు వల్ల ఎలాంటి హాని జరగదని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందిం చాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' నీరు ప్రతి గ్రా మానికి అందుబాటులో ఉంద ని, అదిలాబాద్ జిల్లా మారు మూల గ్రామస్తులు కూడా ఈ నీటిని సురక్షితంగా త్రాగవచ్చ ని, దీని ద్వారా వేసవిలో నీటి సమస్యలు రాకుండా ఉంటా యని ఆన్నారు. ఖండాల, గ్రా మస్తులు, సుంగాపూర్ గోండు గూడ, లంబాడి తాండ, కొ లాంగుడ గ్రామాలను అధికారు లు నీటి సమస్య పై సందర్శిం చడం జరుగుతున్నదని, ఖం డాల గ్రామస్తులు, సుంగాపూర్ గోండు గూడ గ్రామంలో సుమా రు 70 కుటుంబాలు , కొలం గూడ గ్రామంలో సుమారు 48 కుటుంబాలు,లంబాడి తాండ గ్రామంలో సుమారు 112 కు టుంబాలు నివసిస్తున్నాయని అన్నారు.ఈ గ్రామాలలో మిష న్ భగీరథ నీరు వస్తుంది కానీ గ్రామస్తులు నీరు త్రాగడానికి నిరాకరించడం తో ఎక్కడో సు దూర దూరంలో ఉన్న చేతి పంపు, బావుల నుండి నీరు తె చ్చుకుంటున్నారని తెలిపారు. గ్రామస్తులు మిషన్ భగీరథ నీ రు త్రాగడం వల్ల ఎలాంటి ఇ బ్బందులూ తలెత్తవని, మిషన్ భగీరథ నీరు త్రాగడం వల్ల గ్రా మాల్లో నీటి సమస్య ఉండద న్నారు.అలాగే ఎండ తీవ్రత ఎ క్కువగా ఉండడం వల్ల బా వులు, చేతి పంపులలో నీరింకి పోవడం లాంటివి జరిగితే ప్ర త్యామ్నాయ చర్యలు తీసుకుం టున్నామని, ట్యాంకర్ల తో నీటి ని సరఫరా చేయడం జరుగు తుందనీ ఆన్నారు.



2

# ఇంటి పన్నులు కట్టండి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడండి
## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



## ఇంటి పన్నులు కట్టండి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడండి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

**బెల్లంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలో ఆస్తి పన్నును వసూలు చేసేందుకు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సిబ్బంది ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ప్రజలను కోరారు. గురువారం రోజున మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలో తిరిగి ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇంటి పన్నులు చెల్లించకుండా బకాయిలు పడ్డ వారు వెంటనే పన్నులు చెల్లించాలన్నారు. మార్చి నెలాఖరులోగా 100% పన్నుల వసూలుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ప్రవీణ్ వార్డు ఆఫీసర్స్ రవి రాజేశ్వరి, బిల్ కలెక్టర్ లక్ష్మణ్ లు ఉన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**జైనూర్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండల కేంద్రంలో ని జెడ్ పి పి ఎస్ పాటశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు వ్రాసే ప్యాడ్స్ లు గురువారం రోజున ఆదివాసీ మిత్ర వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఆడ వెంకటేష్ ఆధ్వర్యంలో దూలం తిరుపతి గౌడ్ భూదేవి గార్ల జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్షలు వ్రాసే ప్యాడ్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంలో ముఖ్యఅతిథిగా తహసిల్దార్ ఉదయ్ కుమార్ పాల్గొనీ ప్యాడ్లు పంపిణీ చేశారన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ్ కుమార్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భీం రావ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేటి నుండే పదవ తరగతి పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి...**

మధ్యాహ్నం 12.30 గంటల వ రకు జరగనున్నాయి. ఎటు వం టి మాస్ కాపీయింగ్ కు అవ కాశం లేకుండా అత్యంత జాగ్ర త్తగా పరీక్షలు నిర్వహించేందు కు పకడ్బందీ ఏర్పాట్లుచేశారు. పరీక్ష కేంద్రాల సమీపంలోఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వే యాలని ఇదివరకే అధికారు లు ఆదేశాలు జారీ చేశారు. ప రీక్ష కేంద్రాలకు ఇన్విజిలేటర్లు ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు కూడా మొబైల్ ఫోన్ ఇతర ఎలక్ట్రిక్ వస్తువులు తీ సుకెళ్లకుండా నిషేధాజ్ఞలు వి ధించారు. విద్యార్థుల సౌకర్యా ర్థం పరీక్ష సమయాలలో సకా లంలో బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులను ఆదేశిం చారు పరీక్ష కేంద్రాల వద్ద మెడి కల్ క్యాంప్, ఇతర అన్ని సౌక ర్యాలు కల్పించాలని అధికారు లు ఇదివరకే ఆదేశాలు జారీ చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 10106 మంది విద్యార్థులు ఈ సారి పరీక్షలకు హాజరు కాను న్నారు. బాలురు 558, బాలిక లు 493 మంది విద్యార్థులు, ప్రైవేటు విద్యార్థులు 55 మంది హాజరు కానున్నారు. విద్యా ర్థులు ప్రశాంత వాతావర ణం లో 10వ తరగతి పరీక్షలు రా సేందుకు అధికారులు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశారు.

### విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలి పిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

పదవ తరగతి పరీక్షలు రాయ నున్న విద్యార్థులకు జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ఆల్ ద బెస్ట్ చె ప్పారు.నేటి నుండి (శుక్రవారం నుంచి) పదో తరగతి పబ్లిక్ ప రీక్షలు ప్రారంభం కానున్నాయ ని, ఏప్రిల్ 2 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయని, పరీక్షలు ఉ దయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వ రకు జరుగుతాయని అన్నారు.9.35 వరకు విద్యార్థులను ప రీక్ష కేంద్రాలకు అనుమతించ డం జరుగుతుందని తెలిపారు.

పదవ తరగతి పరీక్షలకు సం బంధించి పూర్తి ఏర్పాట్లు చేయ డం జరిగిందనీ అన్నారు.ఎటు వంటి మాస్ కాపీయింగ్ కు అ వకాశం లేకుండా అత్యంత జా గ్రత్తగా ఈ పరీక్షలను నిర్వహిం చాలని, పరీక్షా కేంద్రాలకు సె ల్ ఫోను అనుమతి లేదని, ప్ర తి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చే యడం జరిగిందని, సమీపంలో గలజిరాక్స్ సెంటర్ లను మూ సివేయాలని, పరీక్ష కేంద్రాల వ ద్ద అవసరమైన సిబ్బందిని ఏ ర్పాటు చేసి, విద్యార్థులను పూ ర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అ నుమతించాలని తెలిపారు. ప రీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురకూడదని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సజా వుగా నిర్వహించాలని ఆదేశిం చారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా సమయాలలో సకాలం లో బస్సులు నడపాలని ఆ న్నారు.పరీక్షా కేంద్రాల వద్ద మె డికల్ క్యాంప్, అన్ని సౌకర్యా లు కల్పించాలని అన్నారు.

# ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ




**నార్నూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి)** మండలంలోని తడిహడప్నూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో గురువారం పదవ తరగతి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు బలిరం రాథోడ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు . ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయుడు కవన కోకిల బంకట్లాల్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయుల పట్ల గౌరవం, క్రమశిక్షణతో మంచి విద్యాభ్యాసాన్ని పొందినట్టు తెలిపారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు మెమెంటోలు, కానుకలు మరియు ఇతర సత్కారాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాథోడ్ శ్రీనివాస్, కుమ్ర తానాజీ,పి విజయ్ కుమార్, పీడీ రవీందర్, కె సతీష్, జాదవ్ సంజేష్,ఏహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలిరం, ఉపాధ్యాయులు,జాదవ్ పర్సురాం ,జాదవ్ దీప్ సింగ్, వార్డెన్ అమిత్ కుమార్,ఎస్ ఆర్ పి జాదవ్ రాజేష్ బాబు, సి ఆర్ టి వసంత,కంప్యూటర్ ఐ సి టి మిలింద్ కాంబ్లే , సాయి , ఏఎన్ఎం శ్రీలత, బోధినేతరా సిబ్బందిలు వాగ్మరే సురేష్,మాన్ సింగ్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలి






### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20, (ప్రజా జ్యోతి)** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, వాటిని సా ధించి సమాజానికి సేవ చేయా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ న్నారు. జైనథ్ ఆదర్శ పాఠశా ల లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన నీటి శు ద్ధీకరణ కేంద్రాన్ని ఆయన గురు వారం ప్రారంభించారు. ఈ సం దర్భంగా విద్యార్థులను ఉద్దేశిం చి మాట్లాడుతూ తల్లిదండ్రు లు, ఉపాధ్యాయుల ఆశయా ల మేరకు పట్టుదలతో కృషిచే సి వాటిని సాధించాలని తెలి పారు. పది సంవత్సరాల నిడి వి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొ ని వాటిని సాధించేందుకు కృషి చేయాలని, కానీ ఎట్టి పరిస్థితు ల్లో మానసికంగా ఒత్తిడికి గురి కావద్దని చెప్పారు. ఉపాధ్యా యులు జట్టు స్ఫూర్తితో పనిచే సి, విషయాలను వివరిస్తూ వా రిలో జిజ్ఞాసను నెలకొల్పాలని సూచించారు. జిల్లా విద్యాధి కారి ప్రణీత మాట్లాడుతూ పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఎంపీడీవో రవీంద ర్ నాథ్, ఆరోగ్య పాఠశాల జి ల్లా సమన్వయకర్త అజయ్, ప్రి న్సిపల్ లుందే రాము, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

# అఖండ హరీనామ సప్త ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**ఇచ్చోడ రూరల్ మార్చి 20, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలంలోని జున్నీ గ్రామంలో గత వారంరోజుల నుండి నిర్వహిస్తున్న అఖండ హరీ నామసప్త ముగింపు కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తి శ్రద్ధలతో మెలగడం వల్ల సమాజంలో ప్రశాంత వా తావరణం ఏర్పడుతుందని అన్నారు. అనంతరం గ్రామం లో మంజూరైన నూతన అంగ న్వాడి భవన నిర్మాణానికి భూ మిపూజ చేశారు. వీరితో పాటు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు,అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కళ ప్రజా ప్రభుత్వ హయంలోనే సాధ్యం

## ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్









**జన్నారం ప్రజా జ్యోతి మార్చి 20** ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామంలో 126 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి,పేదోడి కళ్ళలో ఆనందాన్ని నిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో పేదల న్యాయం జరగనుందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు దుర్గం లక్ష్మీనారాయణ సయ్యద్ ఫసివుల్లా, మిక్కిలినేని రాజశేఖర్,సుభాష్ రెడ్డి, డైరెక్టర్ లకావత్ తిరుపతి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పరీక్షా కేంద్రాలను సందర్శించిన మండల విద్యాధికారి మల్లేశం

**బెల్లంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో నేడు జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను మండల విద్యాధికారి మల్లేశం సందర్శించారు, మొదటగా జడ్పీఎస్ఎస్ తాండూర్ సెంటర్ నెంబర్ 03046 నందు బాయ్స్ 122 గర్ల్స్ 98 మొత్తం 220 మంది విద్యార్థులు.అలాగే విద్యా భారతి సెంటర్ నెంబర్ 03047 నందు బాయ్స్ 103 గర్ల్స్ 71 మొత్తం 174 పై రెండు సెంటర్లు మొత్తం విద్యార్థులు 394 మంది పరీక్షలు రాస్తున్నారని మండల విద్యాధికారి మల్లేశం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలు 21.03.2025 నుండి 04.04.2025 వరకు అలాగే సమయము ఉదయం 9:30%ఖఎ% నుండి మధ్యాహ్నం 12:30%జూఎ% వరకు జరుగుతాయి. అలాగే నేడు నుండి జరిగి పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు . పరీక్ష సెంటర్ నందు పోలీస్ సిబ్బంది మరియు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో రెండు పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు రాశారు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత మరియు శ్రీనిధి డిపాజిట్ పథకముపై అవగాహనా





**జైనూర్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల లోని పోచం లోది గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో సహకార బ్యాంకు జైనూర్ వారి ఆధ్వర్యములో గురువారం రోజున పోచం లోద్ది గ్రామపంచాయతీలో నాబార్డ్ ఎఫ్ ఎల్ సి లోక రామరెడ్డి మాట్లాడుచు ప్రతి ఒక్కరికి బ్యాంకులో పొదుపు ఖాతా ఉండవలెను అన్నారు ఈ సందర్భంలో శ్రీ నిధి డిపాజిట్ పథకము 400 లారోజులకు అన్ని బ్యాంకులకంటే అధిక వడ్డి 8.50 శాతము మరియు సీనియర్ సిటిజన్స్ 9 శాతము వడ్డి ఉంటుందని అన్నారు కావున ఇట్టి డిపాజిట్ను ఖాతాదరులు సద్వినియోగము చెసోకవలాని కోరారు అనంతరం పి ఎం భీమా పథకాలపై అవగాహనా కల్పించినారు అనంతరంసైబర్ నే రాల పై తీసుకోవలసిన జగ్రతాలను తెలియజేశారుఈ కార్యక్రమంలో గ్రామా పటేల్ మదావి దేవురావు , డైరెక్టర్ మరియు పాక్స్ సెక్రటరి ప్రకాష్ మరియు రైతులు పాల్గొన్నారు



# 20 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం స్వాధీనం

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20, (ప్రజా జ్యోతి) బుధవారం రాత్రి ఉట్నూర్ మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం మే రకు ఒక వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 20 క్వింటా ల్ల ప్రభుత్వ రాయితీ (రేషన్) బియ్యం లభ్యమైందని ఉట్నూ రు ఎ ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎ స్ తెలిపారు. అక్రమంగా సరు కు రవాణా చేసే ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అక్రమ ర వాణా చేస్తున్న దళారుల పై ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో కే సు నమోదు చేయబడిందని తెలిపారు. కేసు నమోదు అ యిన వారి వివరాలు నల్లన్న కిష్టయ్య %ం/శీ% బుచ్చన్న, ఉట్నూర్, రేషన్ షాప్ డీలర్. ఠాకూర్ అరుణ్ సింగ్ %ం/శీ% ధారా సింగ్, ఉట్నూర్, వాహన డ్రైవర్. ఠాకూర్ ధారా సింగ్ %ం/శీ% శంభు సింగ్, ఉట్నూర్,గ్యాన్ సింగ్, ప్రభుత్వ రాయితీ బి య్యం తక్కువ ధరకే కొని ఎ క్కువ ధరలకు అమ్ముతున్న దళారి. ఈ ముగ్గురిపై కేసు నమోదు అయిందని, తరలి స్తున్న వాహనం (ఎపి 01 టి 4257) స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అక్రమ వ్యాపారం ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద నుండి కొనుగోలు చేస్తూ ఎక్కు వ ధరలకు అమ్ముతున్న దళా రులపై కఠిన చర్యలు తీసుకో బడతాయని ఏ ఎస్ పి హెచ్చ రించారు.

# తుడుం దెబ్బ పిలుపు

## రేపు అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి తుడుందెబ్బ పిలుపు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20, (ప్రజా జ్యోతి) మావల మండలం కోమురం భీమ్ కాలనీ లో నివసిస్తున్న ఆదివాసులకు గృహ జ్యోతి పథకం కింద కరెంటు మీటర్లు మంజూరు చేయాలని కోరు తూ ఈనెల 22 (శనివారం)న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కా ర్యాలయం ముట్టడి నిర్వహిం చ నున్నట్లు ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నాయకులు తెలిపారు. కుము రం భీం కాలనీలో నివాసం ఉం టున్న ప్రజలకు మద్దతుగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, దాని అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాలు, గోండ్వానా పంచా యతీరాజ్ సెంటర్, విద్యావం తులు, మేధావులు, ప్ర జాసా మిక వాదులు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి బీద దయ నీయ పరిస్థితి లో గడుపుతు న్న బీదా దివాసులకు సంపూర్ణ మద్దతు తెలుపాలని కోరారు. మరీ ముఖ్యంగా ఆదివాసి వి ద్యార్థి సంఘాలు, ఆదివాసి యువజన సంఘాలు, ప్రత్యే కంగా చొరవ తీసుకొని ఈ కా ర్యక్రమాన్ని విజయవంతం చే యడానికి కృషి చేయాలని కోరారు. కొమురం భీం కాలనీ లో నివసిస్తున్న ఆదివాసీలు కు టుంబ సమేతంగా ఈ ముట్టడి కార్యక్రమానికి విచ్చేసి విజయ వంతం చేయాలని కోరారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం

# రైతన్నల సేవలో నిమగ్నం కావాలి

### రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కడెం మార్చి 20, (ప్రజా జ్యోతి) ఖానాపూర్ నూతనంగా ఎన్ని కైన వ్యవసాయ మార్కెట్ కమి టీ పాలకవర్గం రైతుల అభివృ ద్ధికి కృషి చేయాలని ఖానాపూ ర్ నియోజకవర్గ శాసనసభ్యు లు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొ న్నారు.గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మ హోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు ల సంక్షేమానికి ప్రత్యేకంగా కృ షి చేస్తోందన్నారు. ఇచ్చిన మా ట ప్రకారం రైతు భరోసా పథ కం కింద 4 ఎకరాల వరకు భూ మి గల రైతు ఖాతాల్లో డబ్బు లు జమ అయ్యాయనీ, త్వర లో మిగితా రైతులకు సైతం అందజేస్తామని తెలిపారు. కాం గ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్ని కైన వ్యవసాయ మార్కెట్ కమి టీ పాలకవర్గం రైతుల అభివృ ద్ధికి పెద్దపీట వేయాలని సూ చించారు. రైతు లేనిదే దేశం లే దని,ఆ రైతన్నలను కాపాడా ల్సిన మనందరి బాధ్యతని, సదా రైతుల సేవలో నిమగ్నం కావాలని పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో నిర్మల్ డీసీసీ అ ధ్యక్షుడు కూచాడి శ్రీహరి రా వు, అధికారులు,జిల్లా ఆర్టీఐ సభ్యులు,వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్లు ,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ మండలాల అధ్యక్షులు, డైరెక్టర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నుండి రక్షణ శిక్షణలను

# సద్వినియోగం చేసుకోవాలి





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20, (ప్రజాజ్యోతి)విపత్తు సంబవించినప్పుడు స్థానికంగా ఉండే యువత, అధికారులు స్పందించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అందిం చే శిక్షణాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ తరపు న ఆపదమిత్ర పేరుతో టీటీడీ సీలో ఈనెల 17 నుంచి 29వ తేది వరకు నిర్వహిస్తున్న శిక్ష ణను కలెక్టర్ గురువారం సంద ర్శించారు. శిక్షణకు వస్తున్న గ్రామ, మండల స్థాయి అధికా రులతో పాటు యువకులతో మాట్లాడారు. శిక్షణ అందిస్తున్న తీరు గురించి అడిగి తెలుసు కున్నారు. నాణ్యమైన శిక్షణను అందించాలని సూచించారు. వారం రోజుల పాటు ఆయా శాఖల అధికారులు విపత్తు సమయంలో అనుసరించే వి దానాలు, ప్రాణాలు ఎలా కా పాడాలో వివరించారు. ఈ కార్యక్రమలో డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీవైఎస్ఓ వెంకటే శ్వర్లు, వైద్యులు డాక్టర్ హరీష్, యు.స్వామి, సిబ్బంది ప్రభాకర్ స్వామి, మహేందర్ తదితరు లున్నారు.ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ విపత్తు సమయంలో సహాయక చర్యలు చేపట్టేందు కు ఎన్డీఆర్ఎఫ్ రావడానికి స మయం పడుతుందన్నారు. ఆ సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా స్థానికంగా ఉండే వారికి ఎంపిక చేసి శిక్షణ అంది స్తున్నామన్నారు. పంచాయతీ రాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, సివి ల్ సప్లయి, పంచాయతీ కార్య దర్శులు, యువకులు నిత్యం వంద మందికి 17 నుంచి 29వ తేది వరకు వారం రోజుల పా టు భోజన సదుపాయంతో శిక్ష ణ ఇస్తున్నామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థా యిలో విపత్తులు సంబవించిన సమయంలో విని యోగించాల న్నారు. అదే విధంగా ఎండా కాలం ప్రారంభమైన నేపథ్యం లో వడదెబ్బ తగలకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేయాలన్నా రు. అగ్ని ప్రమాదలపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవగాహన కల్పించాలన్నారు.

# సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలను పూర్తిగా రూపుమాపాలి.**

**నార్నూర్ మరియు గాదిగూడ పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ.**

**నూతన సిబ్బందికి విధులపై పూర్తి అవగాహనను కల్పించాలి.**

నార్నూర్ మార్చ్ 20(ప్రజా జ్యోతి ) మహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్నందున ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. నార్నూర్ మరియు గాదిగూడ పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. మొదటగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ లు పరిశుభ్రతను కలిగి ఉండాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ప్రతి





ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా విధులను నిర్వర్తించాలని తెలిపారు. రిసెప్షన్ సెంటర్లను వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదు దారు యొక్క అభ్యర్థిని స్వీకరించి సత్వర పరిష్కారం అందించే దిశగా సిబ్బందిని కేటాయించి న్యాయం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు గంజాయి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పండించడం సేవించడం వ్యాపారం చేయడం నేరంగా పరిగణించబడుతుందని ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి చేకూరాదనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ ఐపీఎస్, నార్నూర్ సీఐ రహీం పాషా, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.